# చక్రాయుధం



పి. ఎస్. నారాయణ

# చక్రాయుధం

పి. ఎస్. నారాయణ

## నవల

# చక్రాయుధం

## (నవల)

**చతుర**

మాస పత్రిక,

ఫిబ్రవరి, 2013 సంచికలో

ప్రచురింపబడింది.

**వెల:రు. 120**

# చక్రాయుధం

రాత్రి ఎనిమిది గంటలయింది. ఏ క్షణాననైనా వాన పడవచ్చు అన్నట్లుగా ఆకాశాన్ని పూర్తిగా మబ్బులు కప్పివేసి వున్నాయి. మట్టి వాసనతో చల్లటిగాలి వీస్తోంది. వాకిట్లో ఎర్ర దీపం వెలుగుతుండగా, ఎర్రటి గోడల నడుమ ఆ ముందు గది మర్డర్ జరిగితే అందరూ విభ్రాంతిగా నోరు తెరుచుకు చూస్తున్నంత నిశ్శబ్దంగా వున్నది. ఉండిఉండి చచ్చిన వాళ్ళ కోసం, ఏడవకపోతే నలుగురూ ఏమనుకుంటారో అన్నట్లుగా, ఓ మూలనుంచి చిన్న మూలుగు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ తన సీట్లో కూర్చొని వున్నాడు. ఎదురుగ్గా గోడవారగా బెంచీల మీద అయిదుగురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల కూర్చొని వున్నారు. మూలుగుతున్నది అందులోని ఇద్దరు మగపిల్లలే. ఆడపిల్లయితే మెడవరకూ కత్తిరించిన జుట్టును మాటమాటకూ వెనక్కు నెట్టుకుంటూ పక్కన కుర్రవాళ్ళతో గుసగుసలాడుతోంది.

ఆ అమ్మాయి మాట్లాడినప్పుడల్లా పక్కనే నిల్చున్న హెడ్కానిస్టేబుల్ పెదవులపై చూపుడు వేలు పెట్టుకొని 'మాట్లాడ వద్దు' అన్నట్లుగా సైగ చేస్తున్నాడు. ఆ అమ్మాయి కొద్ది క్షణాలు మాత్రమే నిశ్శబ్దంగా వుండి తరువాత మళ్ళీ మెడవంచి పక్కవాడి చెవి దగ్గర నోటికి పని కల్పిస్తూనే వున్నది.

"ఇంకెంతసేపు అంకుల్! మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టేది... మా నాన్నకు తెలిసిందంటే వచ్చి నానా గోల చేస్తాడు... మీరు తట్టుకోలేరు!" అన్నది బెంచీ మీద

కూర్చున్నదల్లా లేచి, ఓ అడుగు ముందుకు వేసి, కంఠం హెచ్చించి ఇనస్పెక్టర్‌ని భయపెడుతున్నట్లుగా.

ఆ అమ్మాయి పేరు రాగిణి. బి.టెక్. మూడో సంవత్సరం చదువుతోంది. ఎమ్‌సెట్‌లో తక్కువ మార్కులు రావటంతో వాళ్ళ నాన్న మేనేజ్‌మెంట్ కోటాలో డొనేషన్ కట్టి మరీ ఆ అమ్మాయి కోరుకున్న కాలేజీలో సీటు ఇప్పించాడు. అయన తలుచుకుంటే ఆ కాలేజీనే కొనేయగలడు. కాదంటే ఉన్నదాన్ని మూసేయించనూ గలడు.

పక్కన కూర్చున్న మగపిల్లలలో కొందరు భయం భయంగా రాగిణి వంకే చూస్తున్నారు. కళ్ళనీళ్ళు పెట్టుకునో, కాళ్ళు పట్టుకునో, పోలీస్ స్టేషన్‌నుండి బయటపడాలనేది వాళ్ళ అంతరంగపు కోరిక. అప్పటికి అరగంట అయింది వాళ్ళు అక్కడకు వచ్చి. ఒకడే ఒకడు మాటకు ముందు తలెగరేస్తున్నాడు. అతడి పేరు వెంకట్. అదేదో మామూలు విషయమే అన్నట్లుగా నిర్భయంగా మాట్లాడుతున్నది రాగిణి. వాళ్ళకు తోడు అసలు ఏమీ జరగలేదన్నంత నిర్లిప్తంగా కూర్చున్నాడు మరో కుర్రాడు. అతడి పేరు రాజు. మిగతా అందరూ గుండెలు చిక్కబట్టుకు కూర్చున్నారు. వాళ్ళకు పోలీసలంటేనే భయం. ఇక స్టేషన్‌లో కూర్చోవడం అంటే వణుకే పుడుతోంది.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ మాట్లాడలేదు. తను కూర్చున్న కుర్చీలోనుంచి లేవనూ లేదు. రాగిణి వంక చూస్తూ చేయెత్తి 'కూర్చో' అన్నట్లుగా సైగ చేశాడు.

ఓ కానిస్టేబుల్ వాళ్ళ అందరి పేర్లూ, అడ్రసులూ, ఫోన్ నంబర్లు వ్రాసిన పుస్తకాన్ని తెచ్చి ప్రశాంత్ ముందు పెట్టాడు. ఆ పుస్తకాన్ని చేతిలోకి తీసుకుంటూనే, మొదటి పేరు వంక చూశాడు. 'చంద్రశేఖరం'.

"చంద్రశేఖరం ఎవరు?"

పీలగా వున్న చంద్రశేఖరం లేచి నిలబడ్డాడు. ప్రశాంత్ దగ్గరకు రమ్మనమన్నట్లుగా చేయూపితే వచ్చి ఆయన ముందు నిలుచున్నాడు. అతడి కళ్ళు తడుస్తున్నయి. అతడి శరీరం వణుకుతోంది.

"ఈ ఫోన్ నంబరు ఎవరిది?"

"మాదే!" అతడి మాటా నీరసంగా వున్నది.

"మీనాన్న ఏం చేస్తుంటారు?"

"గవర్నమెంటు స్కూల్లో టీచర్‌గా పని చేస్తున్నారు!"

"అంటే నువ్వు పండిత పుత్రుడవన్నమాట... ఎన్నాళ్ళనుంచీ ఈ అలవాటు నీకు?"

అతడి ముఖం తెల్లగా పాలిపోయింది. "లేదు సార్!... ఇదే మొదలు సార్...!" అతడికి దుఃఖంతో మాట స్పష్టంగా బయటకు రావటం లేదు. ఆ వెధవ రామంగాడు తనని బలవంతంగా ఈ లంపటంలోకి దింపాడు– 'ఏం కాదు... ఏం కాదు అంటూ...!"

"ప్రతి నేరస్థుడూ చెప్పేది అదేలేగాని... మీకు వాటిని సప్లయ్ చేస్తున్నది ఎవరు?"

అతడు మాట్లాడలేదు. తల ఎత్తనుకూడా లేదు.

ప్రశాంత్ రెట్టించటంతో, "తెలియదు!" అన్నాడు నోరు పెగుల్చుకొని తప్పక.

"ఇక్కడున్న ఆరుగురిలో ఎవరైనా సరే డ్రగ్స్ సప్లయి చేస్తున్న మనిషిని గురించిన వివరాలు చెప్పి, ఇకముందు ఇలాంటి వెధవ పనులు చేయమూ అని హామీ ఇస్తే, ఏ కేసూ పెట్టకుండా అందరినీ ఇంటికి పంపించేస్తాను!"

"కాలేజీ గేటు దగ్గర బండిమీద కూర్చొని ఉంటాడు... అతడు ఎవరో ఏమిటో తెలియదు... ప్రతిసారీ ఒకడే వస్తాడని కూడా నమ్మకంలేదు... చెప్పిన డబ్బులు ఇవ్వగానే పొట్లం ఇచ్చి వెళ్ళిపోతాడు!" అన్నాడు అందులో ఒకతను.

చివ్వున తలెత్తి అతడి వంక చూచాడు ప్రశాంత్. "అంటే మీ బ్యాచ్‌కి నువ్వే రింగ్ లీడర్‌వి అన్నమాట!"

అతడు నోరు జారి మాట్లాడానా అన్నట్లుగా మౌనంగా ఉండిపోయాడు.

"లేచి రావాలి...!" విసురుగా అన్నాడు ప్రశాంత్. "చెప్పు నీ పేరు?... ఎన్నాళ్ళబట్టీ

నడుపుతున్నావ్ ఈ వ్యవహారాన్ని?"

"వెంకట్!" అతడు లేచి వచ్చి చంద్రశేఖరం పక్కగా నిలబడ్డాడు. "నాకూ కొత్తే సార్... అలా వచ్చిన అతడి దగ్గర తీసుకోవటం ఇది రెండవసారి!"

"అతడికి నిన్ను పరిచయం చేసింది ఎవరు?"

అతడు మాట్లాడలేదు.

"ఏ కాలేజీలో చదువుతున్నావ్?"

చెప్పాడు.

"మీ నాన్న ఏం చేస్తుంటాడు?"

"బిజినెస్!"

"ఏం బిజినెస్సు... ఇదేనా?"

అతడు ఆలస్యం చేయలేదు. "కాదండి... పెయింట్స్ డీలర్‌షిప్ వున్నది... పెద్దబజారులో షాపున్నది!"

"ఇప్పుడు మీ నాన్న ఇంటికి వచ్చి వుంటాడా?... ఇంకా షాపులోనే ఉంటాడా?"

"షాపులోనే ఉంటాడు!"

ప్రశాంత్ రైటర్ని పిలిచాడు. "ఇందులో వున్న ఆరుగురి ఇళ్ళకీ ఫోన్ చేసి వీళ్ళ పేరెంట్స్‌ని రమ్మనమని చెప్పు... వెంటనే రావాలని కూడా చెప్పు...!"

ఒక్కసారిగా అందరూ లేచి నిలబడ్డారు చేతులు అడ్డంగా ఊపుతూ. "వద్దు అంకుల్... వద్దు... మా పేరెంట్స్‌ను పిలవద్దు అంకుల్... ఇంకోసారి మేం ఈ పని చేయం... మమ్మల్ని క్షమించి వదిలేయండి అంకుల్!" అన్నారు ముక్త కంఠంతో ఒక్కసారిగా.

రాగిణీ, వెంకట్ నోరు తెరవకపోవటం గమనించాడు ప్రశాంత్.

"మీరు కూర్చున్న గది ఇందులో ఎవరిది?"

"అది మాదెవరిదీ కాదు... సుదర్శనమని మా కాలేజీలోనే చదువుతున్నాడు... అతడు ఊరికెళుతుంటే తాళం చెవి అడిగి తీసుకున్నాం!" వెంకట్ చెప్పాడు.

అతడి సమాధానంతో ప్రశాంత్‌కు పూర్తిగా నిరూపణ అయింది– ఈ కుర్రగ్యాంగ్ కంతటికీ అతడే లీడర్ అని!

"అతడుంటే అతడూ మీతో కూర్చుండేవాడా?"

"లేదు... వాడికి తెలియదు... మా ఇంట్లో జనం ఎక్కువుంటారు... ఆ విషయం వాడికి తెలుసు... వాడు ఊరికి వెళుతుంటే కాస్త ప్రశాంతంగా చదువుకుంటారా అని చెప్పాను!"

పక్కనే ఉన్న కానిస్టేబుల్‌కు చెప్పాడు. "సుదర్శనం ఎప్పుడు ఊరునుంచి వస్తాడో కనిపెట్టి ఉండండి... రాగానే నా దగ్గరకు తీసుకు రావాలి!"

"యస్ సార్!" అన్నాడు కానిస్టేబులు.

"వద్దు... వద్దు... వాడికిదేం తెలియదు... వాడు చాలా మంచివాడు సార్!" ఆ మాటకు కాస్త ఇబ్బంది పడ్డాడు వెంకట్. నిజానికి సుదర్శన్‌కి ఏమీ తెలియదు. వాళ్ళ అడ్డాను తన గదిలో పెట్టడానికి అడిగారని అతడు ఊహించిగూడా ఉండడు.

"మీరు కాదా మంచివాళ్ళు... అందరూ మంచివాళ్ళే... చేసే పనులే మంచివి కాదు!"

ఉన్నట్లుండి చంద్రశేఖరం వలవలా ఏడ్వసాగాడు. "మా ఇంటికి ఫోన్ చేయవద్దు సార్... మా నాన్నకు రెండు నెలల క్రితమే బై పాస్ అయింది...!"

"మీ తండ్రి పిల్లలకు పాఠాలు చెప్పే గురువు... ఉద్యోగం చాలా చిన్నదే కాకుండా ఆయనకు ఈ మధ్యనే బైపాస్ కూడా అయింది, అలాంటి వ్యక్తి కొడుకువయివుండి ఎందుకు చేశావ్ ఇలాంటి దౌర్భాగ్యపు పని... ఎప్పటికీ ఈ రహస్యం బయట పడదనా నీ ధీమా?"

అతడు మాట్లాడలేదు కాని, ముఖానికి చేతులు అడ్డం పెట్టుకొని ఏడుస్తూనే

ఉన్నాడు.

రైటర్ వాళ్ళందరి ఫోన్ నంబర్లు రాసిన పుస్తకం తెచ్చి ప్రశాంత్ ముందు పెట్టాడు. "అందరికీ ఫోన్లు చేశాను సార్!... ఈ ఒక్క ఫోనే ఎవరూ లిఫ్ట్ చేయటం లేదు ఎన్ని సార్లు చేసినా!"

అది ఆనంద్ అనే కుర్రవాడు ఇచ్చిన నంబరు. ఆనంద్‌ను పిలిచాడు. అతడు దగ్గరకు రాగానే, "చూడు ఈ నంబరు కరెక్టేనా... లేకపోతే కావాలని తప్పుడు నంబరు ఇచ్చావా?"

అతడు కొద్ది క్షణాలు మౌనంగా ఉండిపోయాడు. "కరెక్టే సార్... మా అమ్మా నాన్నా ఇంకా ఇంటికి వచ్చి వుండరు!"

"తొమ్మిది దాటింది... ఇంటికి రాక ఎక్కడుంటారు?"

"ఆఫీసుల్లోనే ఆలస్యమవుతుంటుందనుకుంటాను సార్ వాళ్ళకు!"

విచిత్రంగా చూచాడు అతడి వంక. "అడ్రసు సరైనదేనా?"

తల ఊపాడు అతడు అది 'కరక్టే' అన్నట్లుగా.

"ఇక్కడకు దగ్గరే కదా ఇల్లు... కానిస్టేబుల్‌ను పంపి వాళ్ళను తీసుకురమ్మనమను!" హెడ్ కానిస్టేబుల్‌కు చెప్పాడు.

ఆనంద్ నిర్లిప్తంగా వెళ్ళి మళ్ళా బెంచీ మీద కూర్చున్నాడు. అతడు తండ్రిని పిలవమంటుంటే వద్దనలేదు. దిగులుగా ఇన్‌స్పెక్టర్‌నే చూస్తూ ఉండిపోయాడు.

రాగిణి ఉన్నట్లుండి అన్నది. "మా నాన్నను పిలిచి మీరు చేతులు కాల్చుకోవద్దు అంకుల్... ఆయన రాకుండా ఉంటేనే మీకు క్షేమం!" అన్నది చాలా నిర్లక్ష్యంగా అతడినే చూస్తూ.

"అంటే?" విసురుగా లేచి నిలబడుతూ అరుస్తున్నట్లుగా అడిగాడు.

రాగిణి ఒక అడుగు ముందుకు వేసింది. "మా నాన్న అంటే... చక్రవర్తిగారు...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chakrayudham**

* * *